

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 07 | సంచిక 196 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం, 16, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



## మానసిక ఒత్తిడి..

# మనోవేదన !











వ్యవస్థలను వేధిస్తున్న అధికారులు

అధికారులను వేధిస్తున్న రాజకీయ నాయకులు

ప్రభుత్వాల వేధింపుల్లో వేదన పడుతున్న ప్రతిపక్ష నేతలు

రాజకీయ నాయకుల నియంత పోకడలే ప్రజల మనోవేదన కారణం

పాత కక్షులపై ఉన్న శ్రద్ధ ప్రజాసేవపై లేదు

వేదన పడుతున్న ప్రజలను వేధిస్తూనే ఉన్నారు

మానసిక ఒత్తిడికి లోనవుతున్న ప్రజలపై పట్టింపు లేకుండా పోతుంది

పుట్టడు దుఃఖంలో రైతన్నలు

గుండెను భారంగా చేసుకొని జీవిస్తున్న నిరుద్యోగులు

ప్రజలపై పడే భారమే మానసికంగా వేధిస్తుంది

చట్టాలు ఉన్నోనికి చుట్టాలయ్యాక
అధికారుల వేధింపులు అన్ని అక్రమాలే

పనిగట్టుకుని వేధిస్తే వాటి ఫలితాలు అనుభవించక తప్పదు

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రజలను వేధిస్తున్న ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని డాక్టర్ బరిగెల శివ ఆరోపించారు.సమాజాన్ని ప్రమాదంలో నెట్టి సంబరాలు జరుపుకోవడం రాజకీయ నాయకులు దిగజారుడు పనులకు పాల్పడుతున్నారని అవహేళన చేశారు.పలుకుబడగలిగిన వ్యక్తులందరూ సామాన్య జనాన్ని వేధించడం కొరకు కరుడుగట్టిన కుట్రలను కొనసాగిస్తున్నారని హెచ్చరించారు.పార్టీల పరంగా ముద్రలు వేస్తూ యువతను భయభ్రాంతులకు, వేధింపులకు గురి చేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో స్థానిక సీఐలచే ఫోన్లు చేయిస్తూ రాత్రులవేళల్లో ఇండ్ల పైకి పంపిస్తు చిత్రవధకు గురి చేయడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు.ప్రతి ప్రభుత్వ

- మిగతా 2లో..

## అక్రిడిటేషన్ హక్కుల కోసం కేబుల్ టీవీ జర్నలిస్టుల పోరాటానికి శ్రీకారం

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలోని కేబుల్ టీవీ రంగానికి చెందిన జర్నలిస్టులు, నిర్వాహకులు, ఎంఎస్‌వోలు, సీఈఓలు మరియు వివిధ సంఘాల ప్రతినిధుల సమక్షంలో కేబుల్ టీవీ రంగ సమస్యలు, జర్నలిస్టుల అక్రిడిటేషన్ హక్కుల సాధనపై సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, జేఏసీ ముఖ్య సలహాదారుడు, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, టీజేఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఆనం చిన్ని వెంకటేశ్వరరావు, ఏడబ్ల్యూజేఏ జాతీయ అధ్యక్షుడు కే. కోటేశ్వరరావు, ఎంఎస్‌వో కోలా కిషోర్ గౌడ్ హాజరయ్యారు. సమావేశంలో కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, డిజిటల్ మీడియా విస్తరణ నేపథ్యంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలలో కేబుల్ టీవీ రంగానికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ, కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అక్రిడిటేషన్ ప్రతి

- మిగతా 2లో..



## బహుజన వాదాన్ని మోస్తున్న భట్టి

సామాజిక న్యాయానికి సారూప్యతనిస్తున్నారు.

ప్రజాభివృద్ధిలో ఎక్కడ తగ్గని రాజకీయ చరిష్మా.
సుదీర్ఘ కాలపు రాజకీయాల్లో ఎక్కడ మచ్చలేని నాయకుడు.
పేదలంటే పడిచచ్చేంత ప్రేమ చూపించగలరు.
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు
పుట్టినరోజున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ



2

2

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఓయూ వీసీ విజ్ఞప్తి

## ప్రతి పోలీస్ స్టేషన్‌కు 'పోలీస్ మెంటార్'

ప్రజా భద్రత, మహిళల రక్షణకు హైదరాబాద్ పోలీసుల కొత్త సంస్కరణలు: వీసీ సజ్జనార్



2




## కల్తీ భోజనంపై కఠిన చర్యలు చేపట్టాలి

నాసిరకం భోజనం పెట్టి వ్యాపారం చేస్తున్నారు

సునాయాసంగా ప్రజల నుండి డబ్బుల వసూళ్లలకు పాల్పడుతున్నారు

ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న హోటల్ పై చర్యలు తీసుకోవాలి

ఫుడ్ సేఫ్టీ అథారిటీ దాడులు పెంపొందించాలి

సిటీ మొత్తం ఇదే వ్యాపారం

ప్రజల ప్రాణాలను తోడేస్తున్నారు

3

## అక్రిడిటేషన్ హక్కుల కోసం కేబుల్ టీవీ జర్నలిస్టుల పోరాటానికి శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

జర్నలిస్టుకు మౌలిక హక్కు అని, కేబుల్ టీవీ రంగాన్ని కూడా ప్రధాన మీడియా విభాగంగా గుర్తించి సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు, జర్నలిస్టులు ఐక్యతతో ముందుకు సాగితేనే హక్కుల సాధన సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. కేబుల్ టీవీ రంగ సమస్యల పరిష్కారానికి మరియు జర్నలిస్టుల హక్కుల సాధనకు ఈ సమావేశం బలమైన వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. జేఏసీ కన్వీనర్లు బి. నరసింహాచారి, భరత్ కుమార్, డా. మహ్మద్ యాసిఫ్ పాషా, పొదిళ్ల వెంకట్, మహేష్ కుమార్ ఉపాధ్యాయ, రాచర్ల గోపి, డా. బాను ప్రసాద్, పీట్ల ప్రతాప్, జితేందర్, శ్రీనివాస్, వేణుగోపాల్, కలీమ్, బ్రహ్మం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

### ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఓయూ వీసీ విజ్ఞప్తి

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

ఉస్మానియా విశ్వవిద్యాలయం బోధన, బోధనేతర ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. ఈ మేరకు ఉపముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వీసీ,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విద్యా మరియు పరిశోధన రంగాల్లో సాధిస్తున్న పురోగతిని వివరించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చూపుతున్న చొరవకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) లేదా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) అంశంపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలపై ఉపముఖ్యమంత్రి ప్రతినిధి బృందంతో చర్చించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయంతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు ఓయూ ప్రతినిధి బృందం తెలిపింది. అవసరమైన సహకారం, జోక్యం కూడా అందిస్తానని భరోసా కల్పించినట్లు పేర్కొంది. ఉపముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ఆచార్య జితేందర్ కుమార్ నాయక్, ఆచార్య జి. మల్లేశం, డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా, ఉస్మానియా విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది సంక్షేమం కోసం కృషి చేస్తున్న వీసీ ఆచార్య కుమార్ మొలుగరంకు అధ్యాపకులు ఆచార్య పి. చంద్రశేఖర్, ఆచార్య సిహెచ్. శ్రీనివాస్, ఆచార్య బి. మంగు, ఆచార్య రాజేందర్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## ప్రతి పోలీస్ స్టేషన్‌కు ‘పోలీస్ మెంటార్’

**ప్రజా భద్రత, మహిళల రక్షణకు హైదరాబాద్ పోలీసుల కొత్త సంస్కరణలు: వీసీ సజ్జనార్**

హైద్రాబాద్, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)

ప్రజా భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ హైదరాబాద్ సిటీ పోలీసులు పలు వినూత్న సంస్కరణలు చేపడుతున్నట్లు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. పోలీసు వ్యవస్థకు ప్రజలను మరింత చేరువ చేయడం, పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం లక్ష్యంగా ఈ చర్యలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కానిస్టేబుల్‌ను ‘పోలీస్ మెంటార్’గా నియమించనున్నట్లు సీపీ తెలిపారు. స్థానిక ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సలహాలు, సూచనలు అందించడం, పోలీసు సేవలను ప్రజలకు చేరువ చేయడం మెంటార్ల ప్రధాన బాధ్యతగా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళలు తమ సమస్యలను ఎలాంటి భయం, సంకోచం లేకుండా పోలీసుల దృష్టికి తీసుకురావడానికి “స్పందన - ఆల్ ఉమెన్ ఫస్ట్ రెస్పాండర్ సిస్టమ్”ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ వ్యవస్థ ద్వారా మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందనతో పాటు సానుకూల పరిష్కారం అందించే చర్యలు చేపడతామని చెప్పారు. పోలీసు శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు సజ్జనార్ పేర్కొన్నారు. మహిళల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, సమాజంలో నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కొత్త విధానాలు ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు సమస్యల పరిష్కారంలో వేగం పెంచేందుకు దోహదపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నగరశివారులో డ్రగ్స్ తయారీ గుట్టు రట్టు

**ముఠాను వలపన్ని పట్టుకున్న ఈగిల్ టీమ్**

హైదరాబాద్,జూన్ 15(జై భీమ్ న్యూస్):

హైదరాబాద్ నగర శివారులోని అబ్దుల్లా పూర్‌మెట్‌లో అత్యంత ప్రమాదకరమైన ఎండీఎంఏ డ్రగ్స్ తయారు చేస్తున్న ముఠా గుట్టును ఈగల్ టీం రట్టు చేసింది. సోమవారం డ్రగ్స్ తయారు చేస్తున్న నరేష్, మత్స్యగిరిలను ఈగల్ టీం అరెస్ట్ చేసింది. ఈ ముఠాలో సంతోష్ సింగ్ అలియాస్ రాజు అలియాస్ రాజేష్, విజయ్, అశ్విని పాఠక్ కీలక సభ్యులుగా ఉన్నారని ఈగల్ టీం తెలిపింది. అలాగే రూ.50 లక్షల విలువైన మెఫెడ్రోన్‌తోపాటు రసాయనాలను స్వాధీనం చేసుకుంది. రూ.50 లక్షల విలువైన ఆ ఫ్యాక్టరీని సీజ్ చేసింది. నరేష్, కీసర మత్స్యగిరిలు గత కొన్ని సంవత్సరాలుగా తప్పించుకుని తిరుగుతున్నారని ఈగల్ టీం వెల్లడించింది. రసాయన శాస్త్రవేత్త నుంచి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా సభ్యులుగా వీరు ఎదిగారని తెలిపింది. గతంలో వీరు హత్యలు, దోపిడీలతోపాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని వివరించింది. చివరకు వీరు డ్రగ్స్ తయారీదారులుగా మారారని తెలిపింది. అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్‌లో ఈ ముఠా కీలకంగా వ్యవహరిస్తుందని వెల్లడించింది. గత ఆరు నెలలుగా వీరి కోసం గాలిస్తున్నామని చెప్పింది. 2015 నుంచి దేశవ్యాప్తంగా అక్రమ డ్రగ్స్ తయారీ కేంద్రాలను ఈ ముఠా ఏర్పాటు చేసి.. తన కార్యకలాపాలు కొనసాగిస్తుందని ఈగల్ టీం వివరించింది.

# మానసిక ఒత్తిడి మనోవేదన

మొదటి పేజీ తరువాయి

వ్యవస్థలో ఉన్నత అధికారుల ఆలోచనలు ఉన్నతంగా ఉంటుంటే కింది స్థాయి అధికారుల ఆలోచనలు పనితీరు దిగజారుడుతనాన్ని ప్రదర్శిస్తుందని మొత్తం మీదుగా సాధారణ యువతను సాధారణ ప్రజలను మానసికంగా వేధింపులకు గురి చేయకపోతే రోజువారి ఉద్యోగ బాధ్యతలు తీరుతున్నట్లుగా లేవనే నిరంకుశ ఆలోచనలను నిరూపించుకొని తీరుతున్నారని గట్టిగా ప్రశ్నించారు. సాధారణ ప్రజల ఇండ్లను కూల్చివేయడం సాదారణ రైతులు పండించిన పంటలను భుగ్గిపాలు చేయడం, రైతుల భూములను బలవంతంగా లాక్కోవడం రైతులు పండించిన వరి ధాన్యాలను కొనుగోలు చేయకుండా వేధించడం అసలు కైతే రాజకీయ నాయకులు ఏం చేస్తున్నారో ఏం తోచని పద్ధతులు సామాన్య ప్రజలను వెంటాడుతున్నాయని గుర్తు చేశారు.

**రాజకీయ కక్షలే వేధిస్తున్నాయి..**

రాజకీయ ప్రజా ప్రతినిధుల దగ్గర తిరిగే ద్వితీయ శ్రేణి చిల్లర మల్లర నాయకులు చిరు దందాలకు పాల్పడుతూ గంజాయి అమ్మకాలకు భూకబ్జాలకు చిల్లర గొడవలకు పూనుకుంటూ ప్రతి ఏరియాలోని ఒక్కొక్క పోలీస్ స్టేషన్ను గుత్త పట్టుకున్నట్లుగా సీఐలతో సంబంధాలు పెట్టుకుని వాళ్లకు పడని వ్యక్తులపై ప్రతిపక్ష పార్టీ నాయకులపై యువతపై లెక్కలేనని కేసులు పెట్టిస్తూ వాళ్ళ జీవితాలను భుగ్గిపాలు చేయడంతో పాటు రాజకీయ నాయకులుగా చలామణి అవుతూ యువత జీవితాలను నాశనం చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు నిర్వహిస్తున్న సభలకు సమావేశాలకు యువతను పోగు చేయడం కోసం మధ్యవర్తిత్వం వహిస్తూ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులను డబ్బులకు లొంగతీసుకొని ప్రలోభాలకు లొంగదీసుకుని సమావేశాలకు హాజరయ్యే విధంగా వాళ్ళ విద్యాభ్యాసాన్ని వాళ్ళ జీవిత లక్ష్యాలను పూర్తిగా నాశనం చేస్తున్నారని హెచ్చరించారు. వాళ్ళకు పడని వ్యక్తులు అంటూ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరుగుతూ సామాన్యులను పగబట్టి వేధిస్తుండడం వాళ్లపై మానసిక శారీరక ఆర్థిక దాడులను పురిగొల్పడం వాటితో పాటు అల్లరిమూకలకు పోలీసుల అండదండలు ఉండే విధంగా పైరవీలు చేయడం చిల్లర రాజకీయాలను ప్రేరేపిస్తూ కక్షలను కొనసాగిస్తున్నట్లుగా ఉందని హెచ్చరించారు.చిన్న చిన్న పనులు చేసుకుంటున్న యువత జీవితాలను నాశనం చేయడంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పోలీసులను సహాయకరంగా వాడుకుంటున్నారని హెచ్చరించారు.ప్రజాసేవను బలహీనపరచడం కోసమే యువత జీవితాలను నాశనం చేస్తున్నారని ముఖ్యంగా చదువుకుంటున్న యువతపై పోలీసులచే అడ్డగోలు రుబాబును ప్రదర్శింపజేస్తూ క్షేత్రస్థాయి వేధింపులకు పని పెడుతున్నారని ఘాటుగా స్పందించారు.ప్రతి స్టేషన్ లో పోలీస్ ఉన్నతాధికారుల కండ్లుగప్పి గుట్టు చప్పుడు కాకుండా తప్పుడు కేసులు కడుతూ పోలీస్ శాఖ విలువను దిగజారుస్తున్న అధికారులపై కొరడా జులిపించాలని హెచ్చరించారు.లంచాలకు మరుగుతున్న అధికారులు ప్రతి స్టేషన్ పరిధిలో వివిధ రూపాల్లో స్టేషన్ మామూలు వసూళ్లకు పాల్పడుతున్నారని అలాంటి లంచాల కొరకు సంబంధిత సిబ్బందిని ఆసరాగా వాడుకుంటున్నారని హెచ్చరించారు.




ప్రభుత్వాలు జీతాలు చెల్లిస్తున్న భూకబ్జాలు సెటిల్మెంట్లు చేస్తూ సామాన్యుల భూముల్లో రాజకీయ నాయకుల కోసం భూ వ్యాపారాలకు పాల్పడుతున్నారని వాటి వల్ల సామాన్య ప్రజల మనోవేదన సామాన్య ప్రజల మానసిక స్థితిగతులు పూర్తిస్థాయిలో భయపడే పరిస్థితికి వచ్చాయన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నతాధికారులు తప్పులకు పాల్పడుతూ కిందిస్థాయి ఉద్యోగులను తీవ్రంగా వేధిస్తున్నారని మహిళలనైతే చెప్పడానికి వీలు లేకుండా మానసిక ఒత్తిడిలోనికి నెట్టివేస్తున్నారని హెచ్చరించారు.తెలుగు రాష్ట్రాలలో వింత రాజకీయాలను, విచిత్రమైన రాజకీయాలను చూస్తున్నామని ప్రజలపై ఇంతటి కక్ష కట్టిన రాజకీయాలు కొనసాగించడం వల్ల ప్రజా ప్రతినిధుల దగ్గర తిరిగే చిల్లర మనుషులకు ప్రజలను వేధించాలనే అహంకారం కలగడం రాజకీయ నాయకుల పతనానికి దారి తీయగలదన్నారు.

**వేధింపుల పరంపర..**

ప్రభుత్వాలు ప్రభుత్వ వ్యవస్థలను నడిపిస్తున్నది ప్రజల అవసరాలను తీర్చడంతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అన్ని విధాలుగా ప్రజలకు తోడ్పాటును అందించుట కొరకు సహకారంగా నిలవాలని భావిస్తుండగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సామాన్యులకు మాత్రం ఏ విధమైన పనులు జరగడంలేదని బాహాటంగా తెలుస్తున్నప్పటికీ సామాన్యులు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఏ పని కావడంలేని సందర్భాల్లో విస్తుపోతు బాధపడుతున్నారని తెలియజేశారు.ఏదేమైనా సామాన్యులకు పని జరగాలంటేనే సతాయింపులు వేధింపులు అడ్డంకులు కలిగించబడుతున్నాయని నిజాయితీ కలిగిన పనులకు కూడా వేధింపులు తప్పకపోవడం సామాన్యుల జీవితాలపై ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాల అధికారుల వేధింపుల పరంపర కొనసాగించుటకు అనునిత్యంప్రయాస పడుతున్నారని తెలిపారు .ప్రతిరోజు సోషల్ మీడియాలో లెక్కలేనన్ని విషయాలు వెలుగులోనికి వస్తున్నప్పటికీ మానవత్వం చంపుకుని ఉద్యోగాల్లో కొనసాగుతున్న అధికారులు సామాన్యులను వేధించకూడదనే విషయాలు తెలిసినప్పటికీ కొన్ని సందర్భాల్లో అధికార కార్యాలయాల్లోనికి సామాన్యులను రానివ్వడానికి అధికారులు ఏమాత్రం అంగీకరించట్లేదని సామాన్లు పడుతున్న వేధింపులు తెలియజేస్తున్నాయన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ పోలీస్ విద్యాశాఖలో వైద్యశాఖలో సామాన్యులపై జరుగుతున్న కరుడుగట్టిన వేధింపులు తగ్గించబడలేకపోతుండడం బాధాకరమని తెలియజేస్తూ దినదినం పెరుగుతున్న వేధింపుల వల్ల సామాన్యులు మనోవేదనకు గురై మనస్థాపన చెందుతూ ‘ ఆర్థికపరమైన ఇబ్బందులనే కాకుండా సమస్యల పరిష్కార పరమైన ఇబ్బందులను కూడా ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.కారణం లేకుండా రాజకీయ ఒత్తిళ్లతో సామాన్యులను వేధించే అధికారులను అన్ని ప్రభుత్వ వ్యవస్థలకు అతీతంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా సామాన్యులపై కొనసాగుతున్న వేధింపులను ప్రభుత్వ పెద్దలు పసిగడుతూ అధికారులకు నిర్దిష్టమైన హెచ్చరికలు జారీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఏ ప్రభుత్వ శాఖలో చూసిన మహిళా అధికారులు సామాన్య ప్రజల పట్ల మెరుగైన స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నారని అలాంటి ధోరణి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగించబడాలని అప్పుడే ప్రజలపై జరుగుతున్న వేధింపులు తగ్గిపోతాయన్నారు.డబ్బు సంపాదనపై ఉన్న శ్రద్ధ ప్రజాసేవపై కొనసాగించాలని తెలుపుతూ ప్రతి అధికారి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి ప్రజల వేధింపులపై ఎక్కువ శాతం మనసుకేంద్రీకరిస్తారన్నది బలంగా నమ్మాల్సి ఉంటుందన్నారు.ప్రజలను వేధిస్తున్న అధికారులను చుట్టుముట్టి నిలదీయాల్సిన బాధ్యత ప్రజా సంఘాలకు ఉద్యమకారులది ప్రతిపక్ష రాజకీయ పార్టీల దేనని గుర్తు చేశారు.ప్రజలపై వేధింపులకు పాల్పడుతున్న అధికారుల పట్ల ప్రభుత్వాలు తీవ్రమైన చర్యలకు సిద్ధపడాలని కోరారు.

# బహుజన వాదాన్ని మోస్తున్న భట్టి

**సామాజిక న్యాయానికి సారూప్యతనిస్తున్నారు.**
**ప్రజాభివృద్ధిలో ఎక్కడ తగ్గని రాజకీయ చరిష్మా.**
**సుదీర్ఘ కాలపు రాజకీయాల్లో ఎక్కడ మచ్చలేని నాయకుడు.**
**పేదలంటే పడిచచ్చేంత ప్రేమ చూపించగలరు.**
**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు**
**పుట్టినరోజున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ.**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:

పేద ప్రజల గుండెచప్పుడుగా వెలుగొందుతున్న సామాజిక పూర్తి దాత తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ బరిగెల శివ,జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజా ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత ఎస్.ఎస్.రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.











# కల్తీ భోజనంపై కఠిన చర్యలు చేపట్టాలి








నాసిరకం భోజనం పెట్టి వ్యాపారం చేస్తున్నారు

సునాయాసంగా ప్రజల నుండి డబ్బుల వసూళ్లలకు పాల్పడుతున్నారు

ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్న హోటల్ పై చర్యలు తీసుకోవాలి

ఫుడ్ సేఫ్టీ అథారిటీ దాడులు పెంపొందించాలి

సిటీ మొత్తం ఇదే వ్యాపారం

ప్రజల ప్రాణాలను తోడేస్తున్నారు

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

హైదరాబాద్ మహానగరంలో అడ్డగోలు వ్యాపారాలు జరుగుతున్నాయని చివరకు ప్రజలు తినే ఆహారాన్ని వ్యాపారాలుగా మలుచుకొని ప్రజల వద్ద డబ్బులు దండుకుని అడ్డగోలు వ్యాపారాలు పెరిగిపోతూనే ఉన్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.సోమవారం తను ఎదుర్కొన్న ప్రత్యేక అవమానాన్ని బట్టి సికింద్రాబాద్‌లోని గ్రిల్ 9 హోటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సికింద్రాబాద్‌లోని గ్రిల్ 9 హోటల్‌లో కుళ్లిపోయిన చికెన్‌తో తందూరి వంటకాలు వడ్డిస్తూ వినియోగదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలుపగా. స్వయంగా ఆహారం సేవించడానికి వెళ్లిన తనకే చేదు అనుభవం ఎదురవడం ఆశ్చర్యమేసిందన్నారు.ఆహారం తినడం కోసం ఫుడ్ ఆర్డర్ చేసిన సందర్భంలో చికెన్ తందూరిలో నాణ్యతలేని, దుర్వాసన వచ్చే చికెన్‌ను అందించారని. ఇది ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పని. ఆహార భద్రతా అధికారులు వెంటనే హోటల్‌పై తనిఖీలు నిర్వహించి, ఆహార నమూనాలను పరీక్షించి, తప్పులు నిర్ధారణ అయితే హోటల్‌ను తక్షణమే సీజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానట్లు తెలిపారు.ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే వారిని ఉపేక్షించకూడదని హెచ్చరించిన. డాక్టర్ బరిగెల శివ ఫౌండర్ చైర్మన్, జై భీమ్ టీవీ.



# భర్తకు గుండెజబ్బు..

## సెక్స్ కోరికలు తీర్చలేడని భార్య ఘాతుకం

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

అనురాగ బంధానికి ఆ ఇల్లాలు మంగళసూత్రం సాక్షిగా ప్రమాణం చేసింది. కానీ, క్షణిక సుఖాల వ్యామోహంలో పడి ఆ పవిత్ర బంధాన్ని నడిరోడ్డుపై తెంచేసింది. అనారోగ్యంతో ఉన్నాడన్న జాలి కూడా లేకుండా, కట్టుకున్న భర్తను అత్యంత దారుణంగా కడతేర్చింది. గుండెపోటు మరణంగా కలరింగ్ ఇచ్చి తప్పించుకుందామనుకున్న ఆ కిరాతకురాలి పాపం ప్రియుడి ఎంట్రీతో కటకటాలపాలైంది. ఈ విషాద ఘటన కాకినాడ జిల్లా సర్పవరంలో తీవ్ర కలకలం రేపింది. సర్పవరం సీఐ బి.ప్రకాష్ తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ రూరల్ మండలం సర్పవరంలో మండపం కాలనీకి చెందిన పుల్ల దుర్గాప్రసాద్ (35) ఆటో నడుపుతూ భార్య రమాదేవి, ఇద్దరు కుమార్తెలతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. రెండేళ్ల క్రితం దుర్గాప్రసాద్ గుండెలో స్టంట్లు వేయడంతో ఇంటికే పరిమితం అయ్యాడు. భర్త రోజురోజుకు అచేతనంగా మారుతుండటంతో భార్య రమాదేవి కోరికలు మితిమీరిపోయాయి. ఈ క్రమంలో బాపట్లకు చెందిన ప్రసాదం గోపిసాయితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై, వివాహేతర సంబంధానికి దారితీసింది.అతడు తరచూ బాపట్ల నుంచి సర్పవరం వచ్చి రమాదేవిని తీసుకుని రామచంద్రపురం, విజయవాడ తదితర ప్రాంతాలకు షికారు తిప్పేవాడు. భార్య వ్యవహారంపై అనుమానం వచ్చిన దుర్గాప్రసాద్ నిలదీసి మంచి పద్ధతి కాదని,








ప్రవర్తన మార్చుకోవాలని మందలించాడు. తమకు అడ్డుగా ఉన్న భర్తను తొలగించుకునేందుకు ప్రియుడితో కలిసి పన్నాగం పన్ని నిద్రమాత్రలతో అంతమొందించాలని పథకం వేసింది. ప్రియుడు గోపిసాయి బాపట్ల నుంచి 15 నిద్ర మాత్రలు కొనుగోలు చేసి దేవికి ఇవ్వడంతో మార్చి 13న ఉదయం ఖర్జూర జ్యూస్‌లో వాటిని వేసి భర్తతో తాగించింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిన భర్తను దిండుతో ముఖంపై అదిమి పట్టుకుని ఊపిరాడకుండా చేసి హత్య చేసింది. అనంతరం ఏమీ తెలియనట్లు భర్తకు గుండెపోటు వచ్చి పడిపోయాడని బంధువులకు చెప్పడంతో వారు ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం మృతదేహానికి అంత్యక్రియలు పూర్తి చేశారు. అయితే భర్త చనిపోయి మూడు నెలలు గడవక ముందే రమాదేవి పాత ప్రియుడిని వదిలి.. కొత్త ప్రియుడిని వెతుక్కోవడంతో బాపట్ల బాబుకు కోపం వచ్చింది. అంతే.. ఈ నెల 9న 'మీ అమ్మ జ్యూస్‌లో నిద్రమాత్రలు కలిపి ఇచ్చి ఊపిరాడకుండా చేసి మీ నాన్నను చంపేసింది' అని రమాదేవి కుమార్తె ఫోన్‌కు గోపిసాయి మెసేజ్ చేశాడు. దీంతో హత్య వ్యవహారం బయటపడింది

# అంబాలలో పెరుగుతున్న అనుమానాలు

**300 తాటి చెట్లు కాలిపోయిన ఘటన మరువకముందే మరో అగ్నికీలలు..**

**అంబాల గ్రామం పెద్ద చెరువు కట్టపై మరోసారి అగ్నికీలలు**


**అగ్నిప్రమాదమా..? ఆగంతకుల పనా..? గ్రామంలో చర్చనీయాంశంగా మారిన ఘటన**

**తాటి వనాలపై ఆధారపడిన గౌడన్నల్లో ఆందోళన**

**సహజ సంపదకు వరుసగా నష్టం.. అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు**

**అటవీ, రెవెన్యూ, పోలీసు శాఖలు స్పందించాలని విజ్ఞప్తి**








హన్మకొండ జిల్లా/కమలాపూర్, 14 జూన్ 2026(జై భీమ్ న్యూస్)

అంబాల గ్రామ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం గ్రామంలో మరోసారి కలకలం రేపింది. చెరువు కట్ట వెంట ఉన్న ఎండిపోయిన గడ్డి, పొదలు, తాటిచెట్ల పరిసర ప్రాంతం మంటలకు ఆహుతి కావడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చెరువు కట్ట ప్రాంతంలో పెద్ద సంఖ్యలో తాటిచెట్లు ఉండటంతో మంటలు మరింత వ్యాపించే ప్రమాదం ఏర్పడింది. అయితే గ్రామస్తుల అప్రమత్తతతో మంటలను అదుపులోకి తీసుకురావడంతో భారీ నష్టం తప్పింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్న సమయంలో చెరువు కట్టపై ఉన్న పొడి గడ్డి ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గాలి వేగంగా వీచడంతో మంటలు క్షణాల్లోనే సమీపంలోని పొదలు, ఎండిన ఆకులు, తాటిచెట్ల కింద పేరుకుపోయిన వ్యర్థాలకు వ్యాపించాయి. దీంతో ప్రాంతమంతా దట్టమైన పొగతో కమ్ముకుపోయింది. మంటలు తాటివనం వైపు విస్తరిస్తున్నాయని గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి చెరువు నీటితో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అయితే ఈ ఘటన వెనుక అసలు కారణాలపై గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది సహజంగా జరిగిన అగ్నిప్రమాదమా, లేక ఎవరైనా కావాలనే నిప్పంటించారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎండల తీవ్రత కారణంగా ప్రమాదం జరిగి ఉండవచ్చని కొందరు భావిస్తుండగా, మరికొందరు మాత్రం ఇది కావాలనే చేసిన చర్య కావచ్చని అనుమానిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల అంబాల గ్రామ సరిహద్దుల్లో సుమారు 300కు పైగా తాటి చెట్లు అగ్నికి ఆహుతైన ఘటన ఇంకా గ్రామస్తుల మదిలో నుంచి చెరిగిపోలేదు. ఆ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరగకముందే మరోసారి చెరువు కట్టపై మంటలు చెలరేగడం పలు అనుమానాలకు తావిస్తోంది. రెండు ఘటనల మధ్య ఏమైనా సంబంధం ఉందా..? తాటి వనాలను లక్ష్యంగా చేసుకుని ఎవరైనా కావాలనే విధ్వంస చర్యలకు పాల్పడుతున్నారా..? అనే ప్రశ్నలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. తాటి చెట్లపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గౌడన్నలు ఈ ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరుసగా తాటి వనాలు అగ్నికి ఆహుతి కావడం వల్ల తమ జీవనోపాధికి ముప్పు వాటిల్లుతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాటి చెట్లు కేవలం ఉపాధి వనరు మాత్రమే కాకుండా గ్రామీణ పర్యావరణానికి కీలకమైన సహజ సంపద అని పేర్కొంటున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం, ఇటీవల కాలంలో గ్రామ పరిసర ప్రాంతాల్లో వరుసగా అగ్నిప్రమాదాలు జరుగుతున్నప్పటికీ వాటి వెనుక ఉన్న అసలు కారణాలు వెలుగులోకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఘటనపై అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై అటవీ, రెవెన్యూ, అగ్నిమాపక, పోలీసు శాఖలు సంయుక్తంగా విచారణ జరిపి అసలు వాస్తవాలను వెలికితీయాలని గ్రామస్తులు, గౌడ సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. ప్రమాదవశాత్తు జరిగిందా, లేక కావాలనే నిప్పంటించారా అనే విషయాన్ని నిర్ధారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అంబాల గ్రామంలో వరుసగా చోటుచేసుకుంటున్న అగ్నిప్రమాదాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. సహజ సంపదను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్తులు గుర్తుచేస్తున్నారు. ఈ ఘటనలపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది. అయితే గ్రామస్తులు మాత్రం ఈ వరుస ఘటనలను తేలికగా తీసుకోకుండా సమగ్ర దర్యాప్తు జరిపి నిజానిజాలు వెలుగులోకి తీసుకురావాలని పట్టుదలగా కోరుతున్నారు.


## సోషియాలజీ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలిగా ఆచార్య స్వర్ణలత నియామకం


హన్మకొండ, జూన్ 15 (జై భీమ్ న్యూస్)




కాకతీయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగ పాఠ్య ప్రణాళిక (బోర్డ్ ఆఫ్ స్టడీస్) అధ్యక్షురాలిగా ఆచార్య ఎం. స్వర్ణలత రెండు సంవత్సరాల కాలానికి నియమితులయ్యారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య కే. అయిలయ్య నుంచి ఆచార్య స్వర్ణలత బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఆమె సోషియాలజీ విభాగాధిపతిగా కూడా కొనసాగుతున్నారు. అధ్యాపన, పరిశోధన రంగాల్లో విశేష అనుభవం కలిగిన ఆచార్య స్వర్ణలత నియామకంపై విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

# దళిత మహిళపై.. రూ.23 లక్షల మోసం






Government of India
National Commission for Scheduled Castes
(A Constitutional body set up under Article 338 of the Constitution of India)
(Jurisdiction: Telangana,Andhra Pradesh, Madhya Pradesh & Chhattisgarh)
906,C.G.O.TOWERS,KAVADIGUDA,HYDERABAD-500080
Tele:(040)27534907,29561965 (Fax):040-29561965
Toll Free No. 1800-1800-345
Email:ncsc.ap@nic.in

File No. APCR/OL/TG/2026/333022 — Date : 12/06/2026

Reminder

To,

The Additional DGP, Law & Order, Telangana Police, Hyderbad , Telangana, adg_lno@tspolice.gov.in

The Commissioner of Police, Cyberabad Metropolitan Police, Telangana State. cp@cyb.tspolice.gov.in, scstcyberabad@gmail.com

Sub: Caste abuse and threatening to kill

Sir/Madam,

I am directed to refer to this Commission's letter of even number dated **25/05/2026** on the subject mentioned above and to say that no reply in this regard has been received from your office till date.


It is, therefore, requested that the action taken report/proposed to be taken in the matter may kindly be submitted within **15 Days** from the date of receipt of this letter for placing the same before the Commission.

Encl:-(As above)

Yours faithfully
Dr G SUNIL KUMAR BABU
DIRECTOR

Copy for information to:-
M Sangeetha,2-97/1 Shivaji Nagar Manikonda Hyderabad,Shaikpet,Hyderabad,Telangana,500089




DH KONDAPUR
Main Road, Masjid Banda, Laxmi Nagar, Kondapur, Rangareddy, Rangareddy, Telangana, India
MLC NO = 1132/26
CASUALITY OPD CARD
ABHA CARD
Patient Name: B UMARANI
D/O: BALAIAH
Age/Sex: 37 Yr/F
Mobile: 9618250284
Aadhaar No: NA
Address: Shivaji Nagar Manikonda, Rangareddy, Telangana, India
ABHA Address: NA
ABHA Number: NA
Category: Free
Department: Casualty
Unit: Casuality unit
Room: Casuality Room
Visit Date: 15-Jun-2026
21:13
Queue No: 55
OPD Days: Sun,Mon,Tue,Wed,Thu,Fri,Sat
Register By: Shekar
History: A/H/O assault by Neighbours @ 6:00 pm at Manikonda Shivaji Nagar.
Identification mark:
• Tatoo on (R) forearm.
• mole at lower eyelid of (L) eye.
O/E
• Patient vitals stable
• BP = 140/80 mmHg 1st Readg; 140/110 mmHg 2nd Readg
L/E
• Tenderness/pain at (R) shoulder.
• Tenderness at (R) lower quadrant of Abdomen.
• No External Injuries.
Advice
1. Inj Diclo IM stat
2. Tab PCM 650 mg. BD
3. Tab pantop 40 OD
4. Tab Diclo OD x2

కులం పేరుతో దూషణలు,దాడులు..
పోలీసులే వేధించారంటూ సంచలన ఆరోపణలు!

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

రాయదుర్గం న్యాయం కోసం గత నెల రోజులుగా పోరాటం చేస్తున్న దళిత మహిళ ఎం. సంగీత చేసిన ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. "కేఫ్ చాయ్‌మినార్" పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్న ఎల్లకర్ల విజయ రాఘవేంద్ర రెడ్డి,ఉద్దగిరి నికిషా తనను మరియు తన వ్యాపార భాగస్వామిని నమ్మించి సుమారు రూ.23 లక్షలు మోసం చేశారని ఆమె ఆరోపించారు. బాధితురాలి కథనం ప్రకారం, రూ.8.4 లక్షలు ఆన్‌లైన్ లావాదేవీల ద్వారా,మరో రూ.14 లక్షలు పెట్టుబడి పేరుతో తీసుకుని,తర్వాత ప్రశ్నించగా బెదిరింపులు, దాడులకు పాల్పడ్డారని తెలిపారు. ఈ వ్యవహారంలో దప్పు అర్జున్, కార్తీక్ రెడ్డి, మౌనిక్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారని ఆమె ఆరోపించారు.

**ప్రశ్నిస్తే దాడి.. కులం పేరుతో దూషణలు!**

2026 ఏప్రిల్ 26న తనపై మరియు తన భాగస్వామిపై దాడి జరిగిందని, ఈ ఘటనపై రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని సంగీత వాపోయారు.అంతేకాకుండా, తనను మరియు తన కుటుంబ సభ్యులను ఎస్సీ కులానికి చెందిన వారమంటూ కులం పేరుతో దూషించి, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు.

**కేఫ్‌లోకి చొరబడి ధ్వంసం.. నగదు,ల్యాప్‌టాప్‌లు,సామగ్రి మాయం!**

ఇప్పటికే కోర్టులో సివిల్ సూట్ దాఖలు చేసి న్యాయపోరాటం కొనసాగిస్తున్న సమయంలో, ప్రత్యర్థులు కేఫ్‌లోకి బలవంతంగా ప్రవేశించి ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసం చేయడంతో పాటు క్యాష్ కౌంటర్‌లో ఉన్న నగదు, వ్యాపారానికి సంబంధించిన ల్యాప్‌టాప్‌లు, గ్యాస్ సిలిండర్లు, ఇతర విలువైన సామగ్రిని తీసుకెళ్లారని బాధితురాలు ఆరోపించారు.

**దాడి నుంచి రక్షించుకోవడమే నేరమైందా?**

తనపై దాడి జరుగుతుండగా స్వీయ రక్షణ కోసం విజయ రాఘవేంద్ర రెడ్డికి చెంపదెబ్బ కొట్టానని,ఆ ఒక్క ఘటనను వీడియో తీసి తనపై కేసులు నమోదు చేయడానికి ఉపయోగించుకున్నారని సంగీత తెలిపారు. దాడులు, బెదిరింపులు, ఆర్థిక మోసాలకు సంబంధించిన ఆధారాలు ఇచ్చినా పోలీసులు పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు.

**'నిన్ను ఏ కేసులోనైనా ఇరికిస్తాం' – సీఐ బెదిరించారంటూ ఆరోపణ**

రాయదుర్గం సీఐని కలిసి న్యాయం చేయాలని వేడుకున్నప్పటికీ, తన ఫిర్యాదును స్వీకరించకుండా అవమానకరంగా మాట్లాడారని సంగీత ఆరోపించారు."నేను తలచుకుంటే మిమ్మల్ని ఏ కేసులోనైనా ఇరికిస్తాను" అంటూ బెదిరించారని, తన ఫిర్యాదులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా,తిరిగి తనపైనే కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.

**సివిల్ కేసు ఉందని చెప్పి ఫిర్యాదులు పక్కన.. కానీ కేఫ్‌కు తాళం!**

తాను ఇచ్చిన నాలుగు పిటిషన్లను "ఇది సివిల్ వివాదం" అంటూ పక్కన పెట్టిన పోలీసులు, అదే సమయంలో కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే కేఫ్‌కు తాళం వేసి వెళ్లిపోయారని ఆమె ఆరోపించారు. "ఇది ఎలా న్యాయం?" అని ప్రశ్నించినా స్పందించలేదని వాపోయారు.

**రాష్ట్రంలో న్యాయం దొరకక జాతీయ ఎస్సీ/ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించిన బాధితురాలు**


స్థానిక పోలీసుల నుంచి న్యాయం లభించకపోవడంతో బాధితురాలు జాతీయ ఎస్సీ/ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించారు. ఆమె సమర్పించిన ఆధారాలను పరిశీలించిన కమిషన్, రాయదుర్గం పోలీసుల వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అదనపు డీజీపీకి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కమిషన్ హామీ ఇచ్చినట్లు తెలిసింది.

**"దళిత మహిళకు న్యాయం ఎప్పుడు?"**

ఒకవైపు కోట్లాది రూపాయల మోసం, మరోవైపు దాడులు, కులదూషణలు,ఆస్తుల ధ్వంసం,పోలీసుల నిర్లక్ష్యం ఆరోపణలు... ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. దళిత మహిళగా తాను ఎదుర్కొన్న అన్యాయానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోనని సంగీత స్పష్టం చేశారు.



## హనుమకొండలో మైనారిటీ విద్యార్థులకు ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం




**హన్మకొండ, 14 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల సాధనలో తోడ్పాటునందించేందుకు తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో హనుమకొండలో ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం. రీసు తెలిపారు. తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం ద్వారా బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్.ఎస్.సీ), రైల్వే, పోలీస్, డిఫెన్స్ తదితర పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కోచింగ్ కార్యక్రమం కోసం హనుమకొండ జిల్లాకు 150 మంది అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎస్ఎస్‌సీ, ఇంటర్మీడియట్ లేదా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, అలాగే జూలై 22, 2026 నాటికి కనీసం 18 సంవత్సరాలు నిండి ఉండాలని సూచించారు. అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు మామ్ కళాశాల క్యాంపస్‌లోని మైనారిటీ స్టడీ సర్కిల్ కేంద్రంలో నాణ్యమైన కోచింగ్ అందించనున్నట్లు వెల్లడించారు. కోచింగ్ తరగతులు జూన్ 25, 2026 నుంచి ప్రారంభం కానున్నాయని, మొత్తం 60 రోజుల పాటు కొనసాగనున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం 040-23236112, 9059050062 నంబర్లను సంప్రదించవచ్చని, లేదా directormscccctelangana@gmail.comకు ఈ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. కార్యాలయ పని వేళల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం. రీసు వెల్లడించారు.

## నూతన డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.డి. రాంకుమార్‌కు ప్రభుత్వ వైద్యుల సంఘం శుభాకాంక్షలు



**హన్మకొండ, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌ఓ)గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎస్.డి. రాంకుమార్‌ను ఈరోజు ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజీఏ) హనుమకొండ యూనిట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు డాక్టర్ టి. మదన్మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీ కృష్ణారావు, జిల్లా కార్యదర్శి డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ గౌతమ్ చౌహాన్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కార్యదర్శి డాక్టర్ శిరీష్, మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నరేష్ కూడా డీఎంహెచ్‌ఓను కలిసి అభినందనలు తెలిపారు. జిల్లాలో ప్రజారోగ్య సేవల మెరుగుదలకు తమ వంతు సహకారం అందిస్తామని సంఘం నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతన బాధ్యతల్లో డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ విజయవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## టీజీ సీపీజెట్ --2026 దరఖాస్తులకు నేడు చివరి గడువు

**హన్మకొండ, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**




తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు మరియు వాటి అనుబంధ కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే తెలంగాణ కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ సీపీజెట్ --2026)కు ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని కన్వీనర్ ప్రొఫెసర్ కె. రాజేందర్ తెలిపారు. అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు జూన్ 15 చివరి తేదీ అని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు రూ.500 అపరాధ రుసుముతో జూన్ 17 వరకు, రూ.2,000 అపరాధ రుసుముతో జూన్ 19 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. పీజీ ప్రవేశాలకు అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిన ఆయన, పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు, కోర్సుల జాబితా, అర్హతలు, దరఖాస్తు విధానం తదితర సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని తెలిపారు. అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా గడువులోపు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కన్వీనర్ ప్రొఫెసర్ కె. రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

## పల్స్ పోలియో, స్టాప్ డయేరియా, నులిపురుగుల నివారణ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**హన్మకొండ, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



పోలియో నిర్మూలనతో పాటు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో, స్టాప్ డయేరియా క్యాంపెయిన్, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్, ఆయా కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ట్రాన్సిట్ పాయింట్లు సహా అన్ని పోలియో కేంద్రాల్లో పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని తెలిపారు. అనంతరం జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి ఒక్క చిన్నారి కూడా మిగలకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డయేరియా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని 84,298 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 472 పోలియో బూత్‌లు, మొబైల్ బృందాలు, ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జూన్ 15 నుంచి జూలై 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే జూలై 13, 20 తేదీల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం కింద ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, డీఆర్‌వో శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ శేషాద్రి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూతన విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఘన స్వాగతం

**చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉత్సాహభరితంగా ప్రారంభమైన తరగతులు**

**హన్మకొండ, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులను ఆహ్వానిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు పూలు అందజేసి, మిఠాయిలు పంపిణీ చేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. చిన్నారులు ఆనందోత్సాహాలతో పాఠశాలకు హాజరుకావడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని మండల విద్యాశాఖ అధికారి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని విద్యాభ్యాసంలో ప్రతిభ కనబరచాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నూతి వేణుగోపాలస్వామి మాట్లాడుతూ విద్యార్థులకు సానుకూల వాతావరణంలో బోధన అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, కొత్త విద్యా సంవత్సరంలో లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనగా పాఠశాల ప్రాంగణం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఆనందోత్సాహాలతో తరగతుల్లో పాల్గొన్నారు.



# వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదు

**వృద్ధులను వేధించే వాళ్లను కఠినంగా శిక్షించాలి.**
**సీనియర్ సిటిజన్లను సొంత తల్లిదండ్రులుగా గౌరవించాలి.**
**వయోవృద్ధుల పక్షాన ఎల్లవేళలా నిలబడతాం.**
**డాక్టర్ అనితా రెడ్డి**




**హనుమకొండ జై భీమ్ న్యూస్:-**

సోమవారం జూన్ 15 అంతర్జాతీయ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం హన్మకొండ జెడ్పి ఆవరణలోని సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ హాల్ నందు సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ హన్మకొండ ఆద్వర్యంలో ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు చంద్రమౌళి అద్యక్షత వహించారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఆక్ట్ 2007 రూల్స్ 2011 గురించి వివరించారు , వయో వృద్దులకు వరం ట్రిబ్యునల్ బెంచ్ అని వయోవృద్దులకు ఏ సమస్యలు లేదా వేధింపులకు గురైనా ట్రిబ్యునల్ బెంచ్ ని సంప్రదించాలని ,వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, వయోవృద్దుల చట్టంలో మరిన్ని మార్పులు చేర్పులు రావాలని గ్రామ స్తాయిలో ఈ చట్టం గురించి మరింత ప్రచారం ప్రభుత్వం నిర్వహించాలని అన్నారు. వయోవృద్దులను వేదిస్తే కటిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు , ప్రతి వయోవృద్దులను పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, సీనియర్ సిటిజన్స్ కి వరం ట్రిబ్యునల్ బెంచ్ అన్నారు, సీనియర్ సిటిజన్స్ కి ఏ సమస్యలు వచ్చినా ట్రిబ్యునల్ బెంచ్ కి ఫిర్యాదు చేయాలన్నారు, వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదని అన్నారు, తమకు ఏ చట్టాలు ఉన్నాయి అని తెలిసి కొని తమహక్కులు వినియోగించు కోవాలని, బ్రతికి ఉండగా పిల్లలకు పూర్తిగా ఆస్తులన్నీ పంచకూడదని తమ అవసరాలకు ఉంచు కోవాలని తదనంతరం చెందేలా విల్లు రాయాలని అన్నారు వృద్దులను గౌరవించడం, ప్రేమించడం మన సంస్కారానికి నిదర్శనం అన్నారు, తల్లి దండ్రులను ప్రేమించని వారు, ఇబ్బంది పెట్టే వారు ఎంతటి కోటీశ్వరులైన దరిద్రులతో సమానం అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారుఏదిఏమైనా తల్లిదండ్రుల బాధ్యత పిల్లలదేనని మరువ కూడదని అన్నారు,ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి,చంద్రమౌళి, దేవాచారి , రామమూర్తి, పి.వి శ్రీనివాస్, చంద్రజిత్ రెడ్డి, యుగెందర్, దామోదర్, సరళ, పొన్నాల రాంమోహన్, సంయుక్త, డాక్టర్ ఉష తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ అనితా రెడ్డి అనురాగ్ సొసైటీ చైర్మన్,సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ మెంబర్.

# భౌతిక శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడిగా డాక్టర్ ఎ. నరేందర్ నియామకం



**హన్మకొండ, 15 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక (బోర్డ్ ఆఫ్ స్టడీస్) అధ్యక్షుడిగా డాక్టర్ ఎ. నరేందర్ రెండు సంవత్సరాల కాలానికి నియమితులయ్యారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం భౌతిక శాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా సేవలందిస్తున్న డాక్టర్ ఎ. నరేందర్, ప్రస్తుత పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు డాక్టర్ ఎన్. వరలక్ష్మి నుంచి బాధ్యతలు స్వీకరించనున్నారు. భౌతిక శాస్త్ర విద్యా బోధన, పరిశోధన రంగాల్లో విశేష అనుభవం కలిగిన ఆయన నియామకం పట్ల విశ్వవిద్యాలయ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. డాక్టర్ నరేందర్ నాయకత్వంలో భౌతిక శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళికలను ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంతో పాటు విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుదలకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని సహచర అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఎ. నరేందర్‌ను కలిసి అభినందనలు తెలియజేసి, ఆయన కొత్త బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# ఇండియన్ ఐకాన్ అవార్డుకు ఎంపికైన జూపాక శివమణికి అభినందనలు

**కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ప్రశంసలు**

**హన్మకొండ, 15 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ విద్యార్థి, యువ జర్నలిస్టు జూపాక శివమణి ప్రతిష్టాత్మక "ఇండియన్ ఐకాన్ అవార్డు"కు ఎంపిక కావడం పట్ల విశ్వవిద్యాలయ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. పత్రికా రంగంలో నిబద్ధతతో కూడిన సేవలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేష కృషి చేస్తున్నందుకు గాను "తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ" ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేసింది. వార్తా రంగంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సామాజిక చైతన్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచే సేవలు అందించడం ద్వారా జూపాక శివమణి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం జూపాక శివమణిని ప్రత్యేకంగా అభినందించారు. జర్నలిజం విద్యార్థిగా విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావడంతో పాటు సామాజిక బాధ్యతతో పనిచేస్తూ అవార్డుకు ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. జూపాక శివమణి భవిష్యత్తులో జర్నలిజం రంగంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.



# డాక్టరేట్ సాధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ రామా రత్నమాలకు ఘన సన్మానం

**పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ఆధ్వర్యంలో అభినందన సభ**



**హన్మకొండ, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), హనుమకొండలో తెలుగు విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామా రత్నమాల ఇటీవల డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ బన్నా అయిలయ్య పర్యవేక్షణలో డాక్టరేట్ సాధించడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. రామా రత్నమాల సాధించిన ఈ విజయాన్ని ప్రశంసిస్తూ, ఆమె విద్యా మరియు పరిశోధనా రంగాల్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆమె నైపుణ్యం కళాశాలలో బోధన, అభ్యాసం, పరిశోధన కార్యకలాపాల అభివృద్ధికి మరింత దోహదపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సన్మానితురాలు డాక్టర్ రామా రత్నమాల మాట్లాడుతూ, "భూతం ముత్యాలు సాహిత్యం -- అనుశీలన" అనే అంశంపై ప్రొఫెసర్ బన్నా అయిలయ్య పర్యవేక్షణలో కాకతీయ విశ్వవిద్యాలయానికి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించి పీహెచ్‌డీ పట్టా పొందినట్లు తెలిపారు. కళాశాలలో విధులు నిర్వహిస్తూనే డాక్టరేట్ సాధించడం తనకు ఎంతో ఆనందం, సంతృప్తిని కలిగించిందని పేర్కొన్నారు. పరిశోధన ద్వారా సాహిత్య రంగంలో మరింత అధ్యయనం చేసే అవకాశం లభించిందని చెప్పారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, స్టాఫ్ క్లబ్ సభ్యులు డాక్టర్ రామా రత్నమాలకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ డా. ఎం. అరుణ, వైస్ ప్రిన్సిపాల్ డా. జి. సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సురేష్ బాబు, స్టాఫ్ క్లబ్ సభ్యులు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని డాక్టర్ రామా రత్నమాలకు అభినందనలు తెలిపారు.

# ఇంటి సామాను తరలింపు పేరుతో మోసం చేసిన ముఠా అరెస్ట్

**కాగజ్‌నగర్, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ఇంటి సామాను తరలిస్తామని చెప్పి మోసాలకు పాల్పడుతున్న ఓ ముఠాను బాధితులు చాకచక్యంగా పట్టుకుని పోలీసులకు అప్పగించిన ఘటన కాగజ్‌నగర్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, బాధితులు ఆన్‌లైన్ యాప్ ద్వారా ఇంటి సామాను తరలించేందుకు ఓ వాహనాన్ని బుక్ చేసుకున్నారు. బుకింగ్ మేరకు వచ్చిన వ్యక్తులు సామానును తీసుకెళ్లినప్పటికీ, నిర్ణయించిన గమ్యస్థానానికి చేర్చకుండా మధ్యలోనే పరారైనట్లు తెలిసింది. దీంతో తాము మోసపోయినట్లు బాధితులు గుర్తించారు. అయితే మోసగాళ్లను పట్టుకునేందుకు బాధితులు తెలివిగా వ్యవహరించారు. మరోసారి అదే ముఠాకు ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ ఇచ్చి కాగజ్‌నగర్‌కు రప్పించారు. బుకింగ్ కోసం వచ్చిన వారిని బాధితులు గుర్తించి స్థానికుల సహకారంతో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం మోసానికి పాల్పడిన వారిని పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. ఈ ముఠా ఇతర ప్రాంతాల్లో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఆన్‌లైన్ ద్వారా రవాణా సేవలు వినియోగించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాహనాల వివరాలు, సంస్థల విశ్వసనీయతను ముందుగానే నిర్ధారించుకోవాలని పోలీసులు సూచించారు.



# ప్రజావాణి ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

**అధికారులకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశం**



**వరంగల్, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**


ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదును త్వరితగతిన పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టే లక్ష్యంతో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మొత్తం 202 దరఖాస్తులు నమోదయ్యాయి. వాటిలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 64 దరఖాస్తులు, మున్సిపాలిటీ శాఖకు 48, హౌసింగ్ శాఖకు 22, డీఆర్‌డీఓకు 10, ఇతర శాఖలకు సంబంధించిన 58 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్ చేసిన కలెక్టర్, సమస్యల స్వరూపాన్ని సమగ్రంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి దరఖాస్తుపై పురోగతిని పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం సాయంత్రం 4 గంటల వరకు కార్యక్రమాన్ని కొనసాగించి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్, జడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, డీఆర్వో విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో సాంబశివరావు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీలో భారీ అవినీతి జరిగిందంటూ తెలంగాణ రక్షణ సేన ఆరోపణలు





Excess Payment Related

Actual value of work done (100%) and certified by the GM.

**హైద్రాబాద్, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ)లో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆరోపించారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎస్.టి.పి -17 ప్రాజెక్టులోని మూడవ ప్యాకేజీ పనులకు ప్రభుత్వం రూ.1,280.87 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన బిల్లులను ఇటీవల ఆడిట్ అనంతరం కాంట్రాక్టర్లకు చెల్లించారని, అయితే చెల్లింపుల ప్రక్రియలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. రూ.11.59 కోట్ల మేర చెల్లించాల్సిన బిల్లులకు సుమారు రూ.18 కోట్ల వరకు చెల్లింపులు జరిపి కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసినట్లు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అప్పటి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, ఫైనాన్స్ విభాగానికి చెందిన కొందరు అధికారుల ప్రమేయం ఉందని ఆరోపించారు. గతంలో తిరస్కరించబడిన బిల్లులను తిరిగి ప్రాసెస్ చేసి చెల్లింపులు జరిపినట్లు తెలిపారు. కొంతమంది అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లకు నిర్దిష్ట శాతం మాత్రమే చెల్లించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేసినట్లు ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్.టి.పి -17 మూడవ ప్యాకేజీకి సంబంధించిన బిల్లులపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని, సంబంధిత అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని తెలంగాణ రక్షణ సేన తరపున డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలపై హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ అధికారులు ఇప్పటివరకు స్పందించలేదు.

## భద్రకాళి ఆలయంలో భక్తిశ్రద్ధల మధ్య ప్రారంభమైన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు



**వరంగల్, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని ప్రముఖ దేవాలయంలో మూడు రోజులపాటు నిర్వహించనున్న ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో తొలి రోజు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు జారతి వెంకటేశ్వర్లు, గోపాల విజయకుమార్, పుప్పాల శివశంకర్, మూల రాంమూర్తి, బొమ్మగాని కృష్ణమూర్తి, పురం సతీష్ కుమార్‌లు మేళతాళాలతో ఆలయానికి చేరుకుని అమ్మవారి ఆజ్ఞను స్వీకరించారు. అనంతరం పూర్వాంగ క్రతువులు నిర్వహించి యాగశాలలో ప్రవేశించారు. వేద పండితుల ఆధ్వర్యంలో సర్వతోభద్ర మండలం తదితర మండలాలను రచించి దేవతాహ్వానం నిర్వహించారు. అనంతరం మూలమంత్రానుష్ఠాన హోమాలు, కుటీర హోమం నిర్వహించి జలాధివాసం చేయడంతో మొదటి రోజు కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. ఈ మహోత్సవాలకు విచ్చేసిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ హరివెంకటరామ ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను దేవాలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి రామల సునీత పర్యవేక్షించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, గాండ్ల స్రవంతి, తొగరు క్రాంతికుమార్, అనంతుల శ్రీనివాస్‌తో పాటు అనేక మంది భక్తులు పాల్గొన్నారు. మరో రెండు రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ ప్రధాన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తికి ఘన సన్మానం



**హన్మకొండ, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గడ్డం కేశవమూర్తిని అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. వరంగల్ వాయిస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో బొద్దున వెంకటేశ్వర్లు కేశవమూర్తికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఇటీవల జరిగిన టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా సంఘం ఎన్నికల్లో కేశవమూర్తి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యల పరిష్కారానికి టీయూడబ్ల్యూజే మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన కేశవమూర్తి జర్నలిస్టుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన గడ్డం కేశవమూర్తి, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వృత్తి గౌరవం పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం హనుమకొండ డివిజన్ అధ్యక్షుడు పెరుమానుల తిరుపతి, సహాయ కార్యదర్శి బూర వెంకటేష్, సిహెచ్ సాంబయ్య, ఎండి యూసుఫుద్దీన్, పి. హనుమాచారి తదితరులు పాల్గొని గడ్డం కేశవమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.

## గోల్కొండ హత్య కేసు ఛేదించిన పోలీసులు

### ప్రేమ వివాహం చేసుకున్నందుకు మసూద్ హత్య

హైదరాబాద్,జూన్ 15(జై భీమ్ న్యూస్): నగరంలోని గోల్కొండలో సంచలనం సృష్టించిన హత్య కేసును పాతబస్తీ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సహా నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరిచారు. వారికి కోర్టు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. ప్రేమ వివాహమే ఈ హత్యకు ప్రధాన కారణమని పోలీసులు వెల్లడించారు. 2025, జనవరిలో రుక్సార్ బేగంను మసూద్ చాంది ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ వివాహాన్ని రుక్సార్ సోదరుడు జాహెద్ తీవ్రంగా వ్యతిరేకించాడు. ఈ నేపథ్యంలో వారితో అతడు తరచూ ఘర్షణకు దిగేవాడు. జూన్ 12వ తేదీన సోదరి నివాసానికి తన బంధువులతో కలిసి వెళ్లి మసూద్‌పై జాహెద్ దాడి చేశాడు. ఇనుప రాడ్లు, కత్తులతో బలంగా దాడి చేయడంతో మసూద్ అక్కడికక్కడే మృతి చెందాడు. అయితే ఈ దాడిని మసూద్ తండ్రి షేక్ ఇస్మాయిల్ అడ్డుకోబోయాడు. దాంతో ఆయన కూడా తీవ్రంగా గాయపడ్డాడు. హత్యపై ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

### వర్షాకాలానికి పూర్తి సంసిద్ధతతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### పెన్షన్లు, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లాలో వివిధ దశల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వర్షాకాలంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికారులు పూర్తి సంసిద్ధతతో ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, నూతన పెన్షన్ల మంజూరు, వన మహోత్సవం, గ్రామాల పారిశుద్ధ్యం, వర్షాకాల సంసిద్ధత, తాగునీటి సరఫరా తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రజాదర్బార్, ప్రజావాణి కార్యక్రమాల ద్వారా అందిన పెన్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాకాలంలో వరదలు, భారీ వర్షాల కారణంగా తలెత్తే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగులు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైతే గర్భిణీ స్త్రీలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పునరావాస కేంద్రాలు, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు తదితర మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, దోమలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి నిరంతర తాగునీటి సరఫరా అందేలా చూడాలని, సమస్యలు ఉన్న ప్రాంతాల్లో వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, ముఖ్యంగా మేడారం పరిసర ప్రాంతాల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, డీపీఓ వెంకయ్య, హౌసింగ్ పీడీ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ సంపత్, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి గుర్తింపుగా ఆకుల కుమార్‌కు అవార్డు


**హన్మకొండ, 15 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ టీఎన్‌జీవోస్ భవన్‌లో తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుడు ఆకుల కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్‌కు చెందిన ఆకుల కుమార్ 2001 సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. ఉద్యమ కాలంలో రాస్తారోకోలు, బంద్‌లు, వంటావార్పులు, దీక్షలు, నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ తెలంగాణ ఆకాంక్ష సాధనకు తనవంతు పాత్ర పోషించారు. 2009లో తెలంగాణ ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో కేసీఆర్ అరెస్టుకు నిరసనగా చేపట్టిన ఆందోళనల్లో పాల్గొన్న సందర్భంగా పలు కేసులు నమోదుకావడంతో పాటు జైలు జీవితం కూడా అనుభవించారు. ఉద్యమ లక్ష్య సాధన కోసం అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటూ పోరాట స్ఫూర్తిని చాటారు. అంతేకాకుండా భీమారం ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ఆయన కృషిని గుర్తించిన తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ మునగాల శాంతి, ఆచార్య పోల్లోజు రాజ్‌కుమార్, పొడిశెట్టి పద్మావతి, విష్ణువర్ధన్ తదితరులు ఆకుల కుమార్‌కు శాలువా కప్పి ప్రశంసాపత్రం అందజేసి ఘనంగా సన్మానించారు. అవార్డు స్వీకరించిన అనంతరం ఆకుల కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో తన పాత్రను, సామాజిక సేవలను గుర్తించి ఈ గౌరవం అందించడం సంతోషంగా ఉందన్నారు. తనను అవార్డుకు ఎంపిక చేసిన తెలుగు వెలుగు సాహితీ వేదిక నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు, సామాజిక కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఆకుల కుమార్‌ను అభినందించారు.

## కట్న వేధింపులు భరించలేక యువతి ఆత్మహత్యాయత్నం.. చికిత్స పొందుతూ మృతి

**హసన్ పర్తి, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**




అదనపు కట్నం కోసం అత్తింటి వేధింపులు భరించలేక ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి, చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన హనుమకొండ జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం, హుస్నాబాద్ గ్రామానికి చెందిన కంసాని రాజమల్లు కుమార్తె ముస్కు ప్రవళిక (26)ను సిద్దాపురం గ్రామానికి చెందిన ముస్కు శ్రీకాంత్‌కు వివాహం చేశారు. వివాహ సమయంలో కట్నంగా నగదు, బంగారం ఇచ్చినప్పటికీ, అదనంగా రూ.5 లక్షలు తీసుకురావాలని భర్త, అత్త మరియు ఆడపడుచులు వేధింపులకు గురిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అత్తింటి వేధింపులు భరించలేక ప్రవళిక ఈ నెల 11న ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హనుమకొండలోని రోహిణి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 7.30 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై మృతురాలి తండ్రి కంసాని రాజమల్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. భర్త ముస్కు శ్రీకాంత్, అత్త ముస్కు సీత, ఆడపడుచులు ముస్కు రజని తదితరులపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై హసన్‌పర్తి ఎస్ఐ పి. గోవర్ధన్ దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# అవినీతి అధికారుల భరతం పడుదాం





**బహుజన విద్యార్థుల మనోభావాలు దెబ్బతీయొద్దు.**
**కేయూను శాసిస్తున్న అక్రమార్కుల ముఠా.**
**పనికిమాలిన అధికారులతో విశ్వవిద్యాలయానికి తీవ్రమైన ముప్పు.**
**విశ్వవిద్యాలయంపై కచ్చగట్టిన వెంకట్రామ్ రెడ్డి ఇస్తారి.**
**కాకతీయయూనివర్సిటీలో దళిత విద్యార్థుల,ఉద్యోగస్తుల పైకుల వివక్షత ఓఎస్డీ, స్టూడెంట్ అఫైర్స్ డీన్ బాధ్యతల నుంచి బి వెంకట్రామిరెడ్డి, ఎం.ఇస్తారి లను తక్షణమే తొలిగించాలి.**
**ప్రొఫెసర్ మామిడిల ఇస్తారి అక్రమాలపై సిట్ కమిటితో విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘాల డిమాండ్.**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయాన్ని రక్షించుకోవడం కోసం బహుజన విద్యార్థి సంఘాల నాయకులు కదంతొక్కడం యూనివర్సిటీలో అక్రమార్కులు అవినీతిపరులు విశ్వవిద్యాలయాన్ని తప్పుడు మార్గంలో నడిపించడం కోసం ప్రయాసపడుతూ వ్యక్తిగత స్వార్థాలకు వాడుకుంటున్నారని బహుజన విద్యార్థులు తలపెడుతున్న ఉద్యమాలతో అలాంటి వ్యక్తులకు అధికారులకు శక్తులకు ఒక్కసారిగా గుబులు పుట్టింది.కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం తమదైన శైలిలో కాకతీయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కట్టుబడి పురాతన సమస్యలు మొదలుకొని నూతన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ఆర్థిక నిధుల కొరతలో ఉన్న విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించడం కొరకు ఎంతైతే తీవ్రమైన కృషి చేస్తున్నారో అదే పద్ధతిలో వ్యక్తిగత స్వార్థాన్ని పెంపొందించుకోవడం కోసం అక్రమంగా ఆస్తులు సంపాదించుకోవడం కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడడం కోసం విశ్వవిద్యాలయం మనగడును పూర్తిగా దెబ్బతీయడం కోసం ప్రయత్నిస్తున్న ఆచార్య బి వెంకట్రామ్ రెడ్డి,మామిడాల ఇస్తారి,విశ్వవిద్యాలయ అభివృద్ధికి క్షేత్రస్థాయి అడ్డంకుదారులుగా నిలుస్తూ ఆటంకాలు సృష్టిస్తూ వాళ్ల వ్యక్తిగత అభివృద్ధితో పాటు వాళ్ళ వ్యక్తిగత ఆర్థిక అభివృద్ధిని బలపరచుకోవడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని బహుజన విద్యార్థి సంఘాలు పోవేత్తిన ఉద్యమానికి సిద్ధపడ్డాయి.ఇలాంటి అవినీతి అక్రమార్కులను ఎదుర్కోవాలంటే ఉద్యమాలతోనే సాధ్యమవుతుందని భావించిన కాకతీయ విశ్వవిద్యాలయ బహుజన విద్యార్థి నాయకులు కేయూ ఉపకులపతి,ఆచార్య ప్రతాపరెడ్డి,కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం నేరుగా కలిసి వెంకట్రామ్ రెడ్డిపై, ఇస్తారిపై లిఖితపూర్వకంగా వినతి పత్రం సమర్పిస్తూ ఇద్దరు వ్యక్తులపై సిట్ విచారణ చేపట్టాలని కోరడం విశ్వవిద్యాలయంలో ఒక్కసారిగా అవినీతి అక్రమార్కులకు భయం పుట్టినట్లుగా ఉందని విద్యార్థులు తెలిపారు.విశ్వవిద్యాలయ సొమ్ము తింటూ విశ్వవిద్యాలయానికి ద్రోహం చేసే వ్యక్తులను అస్సలు క్షమించకూడదని ఈ సందర్భంగా విద్యార్థులు హెచ్చరించడం జరిగింది.

**విద్యార్థులు తెలిపిన వివరణ**

సోమవారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ బొచ్చు తిరుపతి ఆధ్వర్యంలో మావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న సంఘాలు సమావేశం ఎం ఎస్ ఎఫ్, ఎన్ ఎస్ యు ఐ, బిఆర్ఎస్వి, బీఎస్ఎఫ్, ఎబిఎస్ఎఫ్, డిఎస్ఎ, డిఎస్ యు, ఎస్ ఎస్ యు, కెయుఆర్ఎస్ఎ,కేయూ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ను కలిసి ఈ కింది విషయాల పై వినతి పత్రం ఇస్తూ, మాట్లాడం జరిగింది, అందులోముఖ్యంగా ప్రొఫెసర్ మామిడల ఇస్తారి గురించి మాట్లాడతు ఎస్ సి,ఎస్టీ అట్రాసిటీ కేసులో జైలుకు వెళ్ళినాడు అని రెండు ఫోర్జరీ కేసులు ఒక చీటింగ్ కేసు వికలాంగులను అవమానపరిచిన కేసులో ఉన్నాయి అని తెలిపారు, కేయూ హాస్టల్ డైరెక్టర్ గా ఐదు సంవత్సరాల కాలంలో కొంతమంది అనుచరులను పెట్టుకొని అవినీతి అక్రమాలకు పాల్పడితే విచారణ కమిటీ ఏర్పడిందని ఆ కమిటీ రిపోర్టును మాయం చేసిన ఘనుడు తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధిని ఔనత్యాన్ని దిగజార్చుడం కై గతంలో కేయు కి న్యాక్ గ్రేడ్ రాకుండా దుష్ప్రచారాలు చేసినాడు యూనివర్సిటీలో విద్యార్థులు,ఉద్యోగస్తుల పై ఒక న్యూస్ పేపర్ తో కుమ్మక్కై అవాస్తవమైన రాతలు రాసి కాకతీయ యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చుతున్నాడు. ఇలాంటి వ్యక్తికి స్టూడెంట్ అఫైర్స్ డీన్ పదవి నుండి తక్షణమే తొలగించి,సిట్ కమిటీ వేసి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది.మరో ప్రొఫెసర్ బైరి వెంకట్రామిరెడ్డి గురించి మాట్లాడుతు దళిత విద్యార్థులు, ఉద్యోగస్తుల పైన వివక్షత ధోరణితో వ్యవహరిస్తూ ప్రొఫెసర్ మామిడాల ఇస్తారికి సన్నిహితంగా ఉంటూ యూనివర్సిటీ అభివృద్ధిని, ఔనత్యాన్ని దిగజార్చడానికి కుట్ర పన్నుతున్న వ్యక్తిని ఓఎస్డీ పదవి నుండి తక్షణమే తొలగించి యూనివర్సిటీని కాపాడాలని డిమాండ్ చేయడం జరిగింది. తదనంతరం పరిపాలన భవనం ముందు అవినీతి అక్రమాలకు కేంద్ర బిందువైన ప్రొఫెసర్ మామిడాల ఇస్తారి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తూ పెద్ద ఎత్తున సేవ్ కాకతీయ యూనివర్సిటీ, మూర్తబాద్ మామిడాల ఇస్తారీ అని నినాదాలు చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు బొచ్చు తిరుపతి, మంద భాస్కర్, అలవాల కార్తిక్, బైరపాక ప్రశాంత్, మంద నరేష్, కలకోట్ల సుమన్, బోట్ల మనోహర్, మట్టెడ కుమార్ కామగోని శ్రవణ్,కళ్లేపల్లి ప్రశాంత్, ఎల్తూరి సాయి, పెండెల రాకేష్, కుమ్మరి శ్రీనాథ్, ధారా సురేష్, అడ్డ రాజేష్ తదితరులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

## హనుమకొండ జిల్లాకు 8 రాష్ట్ర స్థాయి అవార్డులు - జిల్లా కలెక్టర్‌కు ఘన సన్మానం



**హన్మకొండ, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ ప్రకటించిన రాష్ట్ర స్థాయి అవార్డుల్లో హనుమకొండ జిల్లా ఏకంగా 8 అవార్డులు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ను అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో స్వచ్ఛంద రక్తదాన ఉద్యమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా నిర్వహించడం వల్లే రాష్ట్ర స్థాయిలో ఈ గుర్తింపు లభించిందన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే మహోన్నత సేవలో భాగస్వాములైన స్వచ్ఛంద రక్తదాతలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, పోలీసు విభాగం, సామాజిక సేవా సంస్థలు, రెడ్ క్రాస్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. హనుమకొండ రెడ్ క్రాస్ రక్తకేంద్రం రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం సంతోషకరమని పేర్కొన్న కలెక్టర్, రాబోయే రోజుల్లో ప్రథమ స్థానాన్ని సాధించేలా జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో రక్త కొరత లేకుండా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, హనుమకొండ జిల్లా సాధించిన విజయాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. రక్తదాన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఏసీపీలు, ఆర్డీఓలు, రెడ్ క్రాస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. రెడ్ క్రాస్ సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం హనుమకొండ జిల్లాకు గర్వకారణం అని పలువురు అభిప్రాయపడ్డారు.

## అకాల వర్షాలకు కూలిన ఇల్లు

**నష్ట పరిహారం అందేలా చూస్తానన్న గ్రామ సర్పంచ్**

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

వికారాబాద్ జిల్లా దోమ మండలం మోత్కూరు గ్రామంలో సోమవారం రోజు తెల్లవారు జామున గూద (తొండపల్లి) కిష్టమ్మ ఇల్లు కూలిపోయింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేనందున ఎవరికి ఏ అపాయము జరగలేదు. ప్రస్తుతానికి ఆ ఇంట్లో తన పెద్ద కొడుకు సిద్దప్ప (బాలకృష్ణయ్య) తన భార్య ఇద్దరు పిల్లలు నివసిస్తూ ఉండేవారు. వారు రోజు పరిగి పట్టణంలో కూలి పని, కూరగాయలు అమ్ముతూ జీవనం సాగించే వారు వారు. అనుకోకుండా ఇల్లు కూలిపోవడంతో వారికి నివసించేడానికి కష్టంగా మారింది. ఈ విషయం గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ కు కు తెలియజేయగా.. నష్ట పరిహారం అందేలా చూస్తానని, ప్రభుత్వం నుంచి ఏ విధమైన పరిహారమైన వారికి అందేలా చేస్తానని గ్రామ కార్యదర్శి తో వివరాలు సేకరించామని అన్నారు.





## హనుమకొండ జిల్లాలో నకిలీ, చట్టవిరుద్ధ విత్తనాలపై ఉక్కుపాదం

**అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ హెచ్చరిక**

**హన్మకొండ, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలో నకిలీ, చట్టవిరుద్ధ మరియు నాణ్యతలేని విత్తనాల విక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి డా. విజయ్ చంద్ర తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా అన్ని విత్తన దుకాణాలు, డీలర్లు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో అధికారిక అనుమతులు కలిగిన విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలని, ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. బిల్లులు లేకుండా కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించి భవిష్యత్తులో సమస్యలు తలెత్తితే పరిహారం పొందడం కష్టమవుతుందని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని విత్తన దుకాణాలు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించాలని, స్టాక్ వివరాలు, ధరల జాబితా, లైసెన్సులు తదితర సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. నకిలీ లేదా చట్టవిరుద్ధ విత్తనాల విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తనాల చట్టం--1966, విత్తన నియంత్రణ ఉత్తర్వులు--1983, ఈసీ చట్టం--1955 ప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాల బిల్లులు, రసీదులు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా హెర్బిసైడ్ టాలరెంట్ (హెచ్.టి) పత్తి విత్తనాల విక్రయం, నిల్వ మరియు సాగు చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఎవరైనా ఈ విత్తనాలను విక్రయిస్తున్నట్లు లేదా సాగు చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా వ్యవసాయ శాఖాధికారి డా. విజయ్ చంద్ర తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద విత్తనాల విక్రయాలపై అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.




## వర్షాకాలంలో అలసత్వం సహించం: అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరిక

**హైద్రాబాద్, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

వర్షాకాల సీజన్‌లో అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచిస్తూ, అలసత్వంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాకాల సన్నద్ధతపై ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో సోమవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. జూన్ 9న హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షాల సందర్భంగా ఏర్పడిన ట్రాఫిక్ సమస్యలు, ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్ శాఖలు సమన్వయంతో పనిచేయలేదని విమర్శించారు. వర్షాల సమయంలో మున్సిపల్, హైడ్రా, ట్రాఫిక్, జలమండలి, సివిల్ పోలీసు సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అవసరమైతే తాను కూడా రోడ్డుపైకి వస్తానని పేర్కొంటూ, ట్రాఫిక్ జామ్‌లు పునరావృతమైతే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యుత్ సరఫరా అంతరాయాలు, వాటర్ లాగింగ్, చెట్లు కూలిపోవడం వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించే ఇంజినీర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖకు సూచించారు. వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు నాణ్యమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేయాలని సూచించారు. తాగునీటి కలుషితాన్ని నివారించేందుకు నిరంతర నీటి పరీక్షలు నిర్వహించాలని జలమండలి అధికారులకు ఆదేశించారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని వైద్య ఆరోగ్య శాఖ అవసరమైన మందులు, సిబ్బందితో సిద్ధంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## నకిలీ వైద్యుల గుట్టు రట్టు.. అక్రమ అబార్షన్లు, లింగ నిర్ధారణ ముఠా అరెస్ట్

**హైద్రాబాద్, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

నగరంలో అక్రమ గర్భస్రావాలు, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న నకిలీ వైద్యుల ముఠాను పోలీసులు బట్టబయలు చేశారు. మహిళల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్న ఈ ముఠాపై ఎస్‌వోటీ పోలీసులు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి కీలక నిందితులను అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, అబార్షన్ కోసం రూ.50 వేల వరకు డిమాండ్ చేస్తున్న నకిలీ వైద్యురాలు రేవతిని మహిళా కానిస్టేబుల్‌తో నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్‌లో పట్టుకున్నారు. అడ్వాన్స్‌గా రూ.10 వేలు తీసుకుంటుండగా ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆయాగా పనిచేసిన అనుభవంతోనే రేవతి అక్రమంగా గర్భస్రావాలు నిర్వహిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఫార్మసిస్టు సహకారంతో క్లినిక్ నిర్వహిస్తూ మహిళల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టినట్లు పోలీసులు గుర్తించారు. ఇదే ముఠా లింగ నిర్ధారణ పరీక్షల కోసం గర్భిణీల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు బయటపడింది. దళారుల ద్వారా గర్భిణీలను గుర్తించి పరీక్షలకు పంపిస్తున్న నెట్‌వర్క్‌ను కూడా పోలీసులు ఛేదించారు. హయగ్రీవ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిపై దాడులు నిర్వహించిన పోలీసులు, డాక్టర్ సహా మొత్తం ఐదుగురిని అరెస్ట్ చేశారు. తుక్కుగూడలోని క్లినిక్‌లో లింగ నిర్ధారణ పరీక్షలకు సిద్ధమవుతుండగా నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలకు సంబంధించి నాగోలు, వనస్థలిపురం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్రమ గర్భస్రావాలు, లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు. రూ.50 వేలకే అక్రమ అబార్షన్.. రూ.20 వేలకే లింగ నిర్ధారణ అంటూ మహిళల ప్రాణాలతో చెలగాటం ఆడిన నకిలీ వైద్యుల ముఠా అరెస్టు నగరంలో సంచలనం సృష్టించింది.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

**బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**



**హన్మకొండ, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వాటి పరిష్కారాన్ని వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సంబంధిత శాఖల అధికారులు, పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రవి, ఏఎస్పీతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ కేసుల పురోగతి, బాధితులకు అందుతున్న సహాయం, వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నమోదైన అట్రాసిటీ కేసుల్లో పెండింగ్‌లో ఉన్న వాటిని ప్రాధాన్యంగా తీసుకుని విచారణలను వేగవంతం చేయాలని సూచించారు. దర్యాప్తు పూర్తయిన కేసుల్లో చార్జిషీట్లు సకాలంలో దాఖలు చేసి న్యాయ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని పోలీసు అధికారులను ఆదేశించారు. 2023 నుంచి 2026 వరకు జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు ప్రభుత్వం నిబంధనల మేరకు మొత్తం రూ.67.45 లక్షల పరిహారం అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులకు ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ, సహాయ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో పరిష్కారం సాధ్యమైన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, కమిటీ సభ్యులు సూచించిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అట్రాసిటీ ఘటనలకు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నెల నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో తహసీల్దార్లు, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచాలని అన్నారు. ఏసీపీలు మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల విషయంలో పోలీసు శాఖ వేగంగా స్పందిస్తూ దర్యాప్తు, ఎఫ్ఐఆర్‌లు, చార్జిషీట్లు, విచారణలో ఉన్న కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. బాధితులకు న్యాయం అందేలా చట్టపరమైన చర్యలను మరింత వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి సురేష్ కుమార్, ఏసీపీలు ప్రశాంత్ రెడ్డి, నరసింహారావు, ఆర్డీవోలు వెంకటేశ్, వెంకన్న, తహసీల్దార్ సీహెచ్ రాజు, ఎన్జీవో ప్రతినిధులు డాక్టర్ పి. దామోదర్, పురుషోత్తం, నరసింహారావు, ఈవీ శ్రీనివాస్, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు శ్రీకారం

**నేటి నుంచి బీఎల్‌వోలకు శిక్షణ - జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే**
**88.13 లక్షల ఓటర్ల వివరాల్లో అసమానతలు గుర్తింపు**
**అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల**



**హైద్రాబాద్, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

రాష్ట్రంలో ఓటరు జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం సోమవారం నుంచి జూన్ 24 వరకు ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణతో పాటు బూత్ లెవల్ ఆఫీసర్లకు (బీఎల్‌వోలు) శిక్షణ ఇవ్వనున్నారు. జూన్ 25 నుంచి అసలు సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుంది. రాష్ట్రంలోని ప్రతి ఓటరు వివరాలను పరిశీలించి అర్హుల పేర్లు మాత్రమే ఓటరు జాబితాలో ఉండేలా కొత్త జాబితాను రూపొందించనున్నారు. ఇటీవల నిర్వహించిన ఓటరు మ్యాపింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా 88.13 లక్షల మంది ఓటర్ల వివరాల్లో అసమానతలు ఉన్నట్లు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ గుర్తించింది. అయితే ఇది ఓట్ల తొలగింపు ప్రక్రియ కాదని, ఓటరు జాబితా స్వచ్ఛతను పెంపొందించే కార్యక్రమమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. జూన్ 25 నుంచి బీఎల్‌వోలు ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారు. ఓటర్లు తమ పేరు, వయసు, కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా తదితర సమాచారాన్ని పరిశీలించి అవసరమైన సవరణలు సూచించవచ్చు. ఇంటి వద్ద ఎవరూ అందుబాటులో లేకపోతే కనీసం మూడుసార్లు సందర్శించి వివరాలు సేకరించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ సర్వే ఆధారంగా జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేయనున్నారు. జాబితాలో పేర్లు లేకపోయినా లేదా తప్పులు ఉన్నా జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు సవరణల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను సెప్టెంబర్ 28 నాటికి పూర్తి చేసి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారు. పేర్లు, వయసు, బంధుత్వ వివరాలు, డూప్లికేట్ నమోదులు, చిరునామా మార్పులు వంటి అంశాల్లో గుర్తించిన తప్పులను అధికారులు పరిశీలించి సరిచేయనున్నారు. 2002లో జరిగిన ప్రత్యేక సవరణ సమయంలో నమోదైన కుటుంబ సభ్యుల వివరాలతో ప్రస్తుత వివరాలను పోల్చి పరిశీలించనున్నారు. ఏ ఒక్కరి ఓటును కూడా ముందస్తు నోటీసు లేకుండా తొలగించే అధికారం అధికారులకు లేదని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఒకవేళ సాఫ్ట్‌వేర్ ద్వారా అనుమానాస్పదంగా గుర్తించినా సంబంధిత ఓటరు వివరణ తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.

**ప్రజలు ఏమి చేయాలి?**

బీఎల్‌వోలు అందజేసే ఎన్యుమరేషన్ ఫారాల్లో తమ వివరాలను జాగ్రత్తగా పరిశీలించి తప్పులు ఉంటే వెంటనే సవరణ కోరాలని అధికారులు సూచించారు. పేరు, ఇంటిపేరు, వయసు, జన్మతేదీ, కుటుంబ వివరాల్లో మార్పులు ఉంటే ఆధార్, పాన్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, జనన ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు తదితర ఆధారాలను సమర్పించాలని తెలిపారు. కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

## టెట్ పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**

**వరంగల్, 15 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**




రేపటి నుంచి ప్రారంభమయ్యే టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జూన్ 16 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న టెట్ పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు. ఉత్తర్వుల ప్రకారం పరీక్షా కేంద్రాల 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా చేరడం, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడం నిషేధించబడింది. అలాగే పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఆదేశించారు. ఈ నిషేధాజ్ఞలు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. పరీక్షలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, సంఘాలు సహకరించాలని కోరారు. ఎవరైనా నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ హెచ్చరించారు.

## కరుప్ప విజయంతో మరింత బిజీగా త్రిష

### రెమ్యునరేషన్ కూడా పెంచినట్లు టాక్

సౌత్ సినీ ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలకు పైగా తన స్టార్‌డమ్‌ను నిలబెట్టుకున్న హీరోయిన్ త్రిష మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం ఆమె రెమ్యూనరేషన్‌కు సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వరుస విజయాలతో కెరీర్‌లో మళ్లీ బిజీ అయిన త్రిష, కొత్త సినిమాల కోసం తన పారితోషికాన్ని పెంచినట్లు సినీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్రిష కెరీర్‌ను పరిశీలిస్తే ఎన్నో విజయాలతో పాటు కొన్ని పరాజయాలు కూడా ఎదురయ్యాయి. అయితే ప్రతిసారి చిన్న విరామం తర్వాత ఆమె మరింత బలంగా తిరిగి వచ్చి తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇదే కారణంగా ఆమెను సౌత్ ఇండస్ట్రీలో అత్యంత నిలకడైన హీరోయిన్లలో ఒకరిగా భావిస్తారు. ఇటీవల కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాలు సాధించకపోయినా, తాజాగా కరుప్పు వంటి భారీ హిట్‌తో త్రిష మార్కెట్ మళ్లీ ఊపందుకుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఆమె కెరీర్‌లో మరో గోల్డెన్ ఫేజ్ నడుస్తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పెరగడం, ప్రేక్షకుల్లో ఇప్పటికీ మంచి ఆదరణ ఉండటం ఆమె క్రేజ్‌కు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. యువ హీరోయిన్ల నుంచి గట్టి పోటీ ఉన్నప్పటికీ, తన అనుభవం, నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో త్రిష ప్రత్యేక స్థానాన్ని కొనసాగిస్తున్నారు. అందుకే నిర్మాతలు ఇప్పటికీ ఆమెను తమ ప్రాజెక్టుల్లో భాగం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని సమాచారం. ఇటీవల విడుదలైన కరుప్పు చిత్రం విజయంతో త్రిషకు కొత్త అవకాశాలు మరింత పెరిగినట్లు టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి రూపొందే ద్విభాషా చిత్రాల కోసం ఆమెను సంప్రదిస్తున్నట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే త్రిష తన రెమ్యూనరేషన్‌ను కూడా పెంచినట్లు వార్తలు వెలువడు తున్నాయి. మరోవైపు త్రిష చేతిలో ఇప్పటికే పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగు, తమిళంతో పాటు ఇతర దక్షిణాది భాషల నుంచి కూడా అవకాశాలు వస్తున్నాయి.

